

**స్కూటర్‌కు** స్టాండు వేసి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ లోపలికి వస్తున్న భర్తను చూసి సోఫాలో కూర్చుని తీరిగ్గా ఫోన్‌లో మాట్లాడుతున్న ప్రియ—"ఓ.కె. గుడ్‌బై" అంటూ ఫోన్ పెట్టేసింది.

"ప్రియా! త్వరగా బట్టలు సర్దు." కంగారుగా అన్నాడు.

"ఎక్కడికి?

అరగంట క్రితం వచ్చిన టెలిగ్రామ్‌ను ఆమె చేతిలో ఉంచాడు... 'మదర్ సీరియస్ స్టార్ట్ ఇమ్మీడియట్లీ.'

ప్రియ కనుబొమ్మలు చిరాగ్గా ముడుచుకున్నాయి- ఇప్పుడే ఇది రావాలా అన్నట్టుగా. "వెళ్తారా?"

"వెళ్తారా ఏమిటి? వెళ్దాం."

ఆమె అలా అడగడంలో అంతరార్థ మేమిటో అతనికి తెలుసు. నాలుగు నెలల క్రితం ఇలాగే టెలిగ్రామ్ వస్తే ప్రియ తన ఫ్రెండ్ పెళ్ళికి వెళ్ళితే. ఒక్కడే వెళ్ళాడు. కాస్త ఒంట్లో బాగాలేని మాట నిజమే కానీ. మరీ టెలిగ్రామ్ ఇచ్చే పరిస్థితి ఏం కాదు.

"నాకెన్నో అర్జంటు పనులున్నాయి. ఎందుకు. నాన్నా. టెలిగ్రామ్ ఇచ్చారు?" ముఖం గంటు పెట్టుకుని అడిగాడు భానుచందర్.

"మీ నాన్న నేం అనకురా. నేనే ఇమ్మన్నాను. పక్కింటాయనతో చెప్పి. మీ నాన్న ఇవ్వలేదు టెలిగ్రామ్. ఎందుకోరా. నాయనా. నిన్ను చూడాలనిపించింది" అంటుంటే ఆమె గొంతు సన్నగా వణికింది.

ముభావంగా కూర్చున్న కొడుకును మెరుస్తున్న కళ్ళతో ప్రేమగా చూసుకుంటూ. "చంద్రం! టెలిగ్రామ్ చూడగానే భయంగా లేదురా నీకు!"

"ఏదో సామెతలా రెండోసారి ఇలా వస్తే నమ్మటం కష్టం."

భువనేశ్వరి కళ్ళు చెమర్చాయి. "నిజంరా. చంద్రం! నీపై పీడకల వచ్చింది. నిన్ను చూడాలని ఎంతో ఆరాటం. వద్దామంటే ప్చ్... ప్రయాణాలు చేయలేను. ఈ చివరి రోజుల్లో కొడుకులు. కోడళ్ళు. మనుమలు. మనుమరాళ్ళ మధ్యన తిరగాలని కోరికరా. మీ రేమో అంతంత దూరాన ఉన్నారు. మనసులో ఉంటుంది చూడాలని. ప్చ్... ఎలా?"

మౌనంగా చూశాడు భానుచందర్ తల్లి వైపు.

"ఎన్నాళ్ళయిందో పెద్దాడ్ని. చిన్నాడ్ని చూసి!" నిట్టూర్చింది. భానుచందర్ పైనున్న ఇద్దరు కొడుకుల్ని తలచుకుని.

"మీరు వస్తామంటే వద్దన్నామా మేము..." కోపంగా అన్నాడు.

"ఎందుకురా అంత కోపం? మీ నాన్నగారు కష్టార్జితంలో ఈ ఇల్లు కట్టించారు. మీ ముగ్గురూ ఈ ఇంట్లోనే పుట్టి పెరిగారు. చదువుకున్నారు. ఈ ఇంట్లోనే ఎన్నో నోములు. వ్రతాలు చేసుకున్నాను. కన్న తల్లిలా అనిపిస్తుందిరా ఈ ఇల్లు. మీరు నన్ను చూడాలని అనిపించకపోయినా. నేను ఈ ఇంటిని చూడకుండా ఉండలేను." బాధగా పలికింది.

"ఈశ్వరీ! భోజనాలు వడ్డించు. తరవాత మాట్లాడుకో వచ్చు." వాసుదేవమూర్తికి తెలుసు- విషయం పెడత్రోవన పడుతోందని.

ఎంతో ప్రేమగా వడ్డించి. కింద చతికిలబడి విసనకర్రతో విసరసాగింది భర్తకు. కొడుకుకు. మూడు నిమిషాల్లో భోజనం ముగించాడు భానుచందర్. ఆ సాయంత్రమే బయల్దేరాడు.

"అప్పుడే వెళ్తావురా?" మనసు నిండా బాధ- కొడుకు వెళ్తున్నందుకు.

"వెళ్ళొస్తా అమ్మా! వస్తుండు."

"ఇదే నేను పోయి ఉంటే నాలుగు రోజులు ఉండేవాడివే గదరా?"

"అమ్మా!"... "ఈశ్వరీ!" ఇద్దరూ ఒకేసారి పిలిచారు.

"ఎందుకిలా పిచ్చి మాటలు మాట్లాడతావ్. పోతే ఉండనా! ఇంకా నేను నయం... వాళ్ళు ఈ మాత్రం కూడా రావటం లేదుగా!" ఇద్దరన్నల గురించి అన్నాడు.

"ఉద్యోగస్థులకు పడదు గదరా. వాళ్ళకు అదే భయమే."

చిరాగ్గా ఉంది భానుచందర్‌కు అక్కడ ఉండటం. ఎప్పుడు తన ఇంటికి వెళ్ళాలా అని పించేట్టుగా ఉంది అతనిలో ఆరాటం.

"వస్తా అమ్మా. వస్తా. నాన్నా! ఉత్తరాలు వ్రాస్తుండండి." చిన్న బాగ్ ఊపుకుంటూ చకచక వెళ్ళిపోయాడు భానుచందర్.

కొడుకు వెళ్ళగానే మంచంపై వాలిపోయి చిన్న పిల్లలా వెక్కి వెక్కి ఏడ్చింది. వాసుదేవమూర్తి కళ్ళు నీళ్ళతో నిండాయి. మంచం పట్టెపై కూర్చుని ఆప్యాయంగా తల నిమిరాడు.

"ఈశ్వరీ! ఏమిటిది చిన్న పిల్లలా? బాధపడకు... మన కొడుకుల మనస్తత్వాలు ఎలాంటివో మనకు తెలియదా?"

"ఎందుకో... ఎందుకో నండీ! నేను పిల్లల్ని చూడకుండా ఉండలేను. పిచ్చి ప్రేమంటే ఇదే... కన్న ప్రేమ. వాళ్ళు... వాళ్ళు... మనల్ని కనీసం చూడటానికి కూడా రారా!"

# మాలాగ ఎందరో...?

## 'హిమబిందు'


సంప్రదాయాల
సర్వోత్తమ సృష్టి
...ఆప్కో
సంప్రదాయ కూచిపూడి నృత్యం
కాలవాహినితో పరుగులు
తీస్తూ సంతరించుకుంటున్న
ప్రాముఖ్యానికి అడుగడుగునా
నిండు మనసుతో నివాళిస్తూనే
వున్నారు నృత్యకారులు ఈనాటికీ!
ఆప్కో సృష్టించిన నవ చైతన్యమే
వైభవోపేతమైన ధర్మవరం సిల్కు చీర!
మిరుమిట్లు గొలిపే మేలి బంగారు
ఛాయలతో గతసోయగాలను జతపరచి
నిర్విరామంగా కష్టించి చేనేత కళాకారులు
సృష్టించినవే ధర్మవరం సిల్కు చీరలు.
అందుకోండి
20%
పండుగ
రిబేట్
ఆప్కో
ప్రఖ్యాత నృత్యకళా తపస్విని శోభానాయుడు ఈ భంగిమలో
ధర్మవరం సిల్కు సౌందర్యాలను ద్విగుణీకృతం చేస్తోంది!
kiron/apco/85/s4

"మనం బాగానే ఉన్నాంగా, ఈశ్వరీ?"

"ఏమండీ!"

"నిజం. ఈశ్వరీ! వాళ్ళకి తీరదు. సెలవులుండవ్. గొప్ప గొప్ప ఉద్యోగాలు మరి. ఎవరు చేస్తున్నారు చెప్పు ఈ ఊళ్ళో-మన పిల్లలు చేసేంత పెద్ద ఉద్యోగాలు? సంపాదన... ఒకటే సంపాదన. వస్తువులు కొనటం. ఫర్నీచర్ కొనటం. ఇల్లు కొనటం. క్షణం తీరి కెక్కడిది వారికి. మనం పోతే ఎంతో తీరిక వాళ్ళకు. నెల రోజులైనా ఉంటా రప్పుడు. తప్పని సరి కదా! మళ్ళీ నలుగురిలో అహా ఎంత బ్రహ్మాండంగా చేశారు కర్మలు అని మెచ్చుకునేలా పొగడొద్దూ. పేరు రావద్దూ?"

"నలుగురి కోసం అప్పుడు వస్తారు. ఇలాగు కన్న తల్లిని. వాళ్ళకు జన్మనిచ్చిన దాన్ని... నన్ను చూడటానికి రారా?" బాధగా అడిగింది.

ఎంతో సేపు అలా అడుగుతూనే ఉంది. అయినా ఓదారుస్తూనే ఉన్నాడు.

నిజానికి ముగ్గురు కోడళ్ళకూ వాళ్ళంటే లెక్కలేదు. అత్తగార్నీ, మామగార్నీ చూస్తే పెద్ద చిరాకు వాళ్ళకు. ముగ్గురివీ లవ్ మారేజీలు. అంతో ఇంతో పంపుదాం కానీ. వాళ్ళక్కడికి వద్దు అని ముగ్గురూ భర్తలతో చెప్పుకున్నారు. నిజానికి ఆ ఇద్దరికీ కాస్తా భయం వేసింది. ఎక్కడ తమ దగ్గరికి రమ్మంటారో. లేకుంటే చెరోకళ్ళ దగ్గర ఉండాల్సి వస్తుందేమో అని. హాయిగా నిర్భరాలుగా ఈ ఇంట్లోనే ఉండిపోవాలి. ఎక్కడ వస్తారో అన్నట్టుగా ఎప్పుడో ఒకసారి చుక్క తెగి పడ్డట్టుగా అంటుంటారు రమ్మని. తలా కొంచెం డబ్బు పంపిస్తారు వాళ్ళు బతకటం కోసం. అది సరిపెట్టుకోవాలి. వంటెలు, చీరెలు, అటూ ఇటూ ఊర్లు తిరగాలంటే డబ్బు చాలదు. ఉత్తరం రాయలంటే ఎంతో మొహమాటం.

చిన్నప్పుడు వాళ్ళు అడగగానే-లేకున్నా అప్పు తెచ్చి ఇచ్చేవాడు. ఈరోజు అవసరాలు తెలుసుకుని ఇస్తారనే ఆశ అలాగే అణిగిపోయింది. భువనేశ్వరికి ఆరు నెలల నుండి ఒంట్లో ఏం బాగుండటం లేదు. ఏదో దిగులు మనసులో పెట్టుకుంటూ చిక్కి శల్యమైపోయింది. వాసుదేవ మూర్తి కన్నీళ్ళతో భార్యకు ఉపచారాలు చేస్తూ మంచం దగ్గరే ఉంటున్నాడు.

"ఈశ్వరీ! పిల్లలకు టెలిగ్రామ్ ఇవ్వనా?"

"మీరా?" ఆశ్చర్యపోయింది.

"అవును. ఈశ్వరీ..."

"చివరి ఘడియ అంటారా?"

"అంత మాటనకు. ఈశ్వరీ. నేను తట్టుకోలేను. నీకు నేను నాకు నువ్వు... మనిద్దర్లో ఒకళ్ళం లేకుంటే ఇంకొకళ్ళం ఎలా బతుకుతాం చెప్పు!" ఆమె ముఖాన్ని ఆప్యాయంగా నిమిరి కన్నీళ్ళతో చూశాడు.

"నా కేమయిందండీ? క్షేమంగా ఉంటాను." అలా అంది గాని. ఆ రాత్రే కన్ను మూసింది భువనేశ్వరి.

కొడుకులకు ఎవరు టెలిగ్రామ్స్ ఇచ్చారో అతనికి తెలియదు. మంచి మనసున్న వాళ్ళరు మనుషులు కరువా? ఆప్యాయత కరువా? చుట్టుపక్కల వారే అన్నీ చూస్తున్నారు.

భానుచందర్‌కు టెలిగ్రామ్ అందటం. ఫ్రెండ్ కలవటం ఒకేసారి జరిగాయి.

"అరె. వెళ్ళలేదు నువ్వింకా? మీ అమ్మగారు పోయారు. నేను పట్నా గెండియింది... నువ్వు వెళ్ళావనుకున్నా."

భార్యా పిల్లలతో బయల్దేరాడు భానుచందర్. చూసుకుందామన్నా తల్లి శవమైనా లేదు. ఎప్పుడో కాలి బూడిద అయిపోయింది. సుమంగళిగా పోయింది. పెద్ద ముత్తయిదువ! తన కేం కొడుకులు. కోడళ్ళు. మనుమలు. మనుమరాళ్ళు...అదృష్టవంతురాలు. అమ్మలక్కల మాటలు వినలేక పోతున్నాడు వాసుదేవమూర్తి.

తనను... తనను ఒంటరి వాణ్ని చేసి పోయింది. కూలిపోయాడాయన.

పదకొండు రోజులు గడిచాయి. బంధువులతో ఇల్లు కిటకిట లాడిపోతోంది. నవ్వులు. పరాచకాల మధ్య ఉన్నారు చాలామంది.

"అది కాదండీ. బాగా లేదని ముందు తెలిస్తే వచ్చేవాళ్ళం కదా! ప్చ్. అమ్మను చివరిసారి చూసుకోలేక పోయాం." పెద్దకొడుకు బాధ.

"అంతో ఇంతో పంపుతూనే ఉంటిమి. పరాయి వాళ్ళ కిచ్చినట్లు టెలిగ్రామ్ ఇవ్వకపోతే మా ఇద్దరి కంటే కాస్తా దగ్గర ఉన్నవాడు భానుగాడి దగ్గరికి మనిషిని పంపితే ఏం పోయిందో? వాడన్నా వచ్చేవాడుగా. కొడుకుల్లో వాడన్నా చూశాడనే తృప్తి ఉండేది." రెండో కొడుకు ఆవేదన.

"నేను అప్పుడప్పుడు వస్తూనే ఉంటానండీ. అక్కడికి రమ్మంటే రారు.. మాకు అక్కడ ఉద్యోగాలాయె. వదులుకొని వీళ్ళ దగ్గరికి రాలేం కదా!" భానుచందర్ జాలి.

"అరేయ్! మరీ అంతగా నటించకండిరా నలుగురు లేరుట. నేను మనిషిని పంపారా పంద రూపాయి లిచ్చి. అంత దూరంలో ఉన్న మా డాడు మాకు దగ్గర్లో ఉన్నట్టా. ఏం పంపుతున్నార్రా మీరు—, మీ అమ్మ మందులకు. మా తిండికి చాలుతున్నాయి అంతే. ఇవన్నీ వీళ్ళందరికి ఎదురుగా చెబితే... చెప్పాలనే ఆవేశం ఉందిరా నాకు. కానీ... కానీ. నా ఈశ్వరికి మాటిచ్చాను- కొడుకుల గురించి నలుగురితో చెడుగా చెప్పనని. అలా మాట తీసుకుంది నా దగ్గర.

మన పిల్లలు పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు. మనల్ని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నారని అందరూ నమ్ముతున్నారు. మన పిల్లల్ని ఎంతో పొగుడుతున్నారు. మనం కన్నవాళ్ళం. వాళ్ళ గురించి చెడుగా అనుకోవద్దు ఎవ్వరూ. మనం అనుకోవద్దు. ఏమండీ! నేను చనిపోయినా, మీరు... మీరు ఈ ఇంట్లోనే ఉండండి. అంతో ఇంతో పంపుతారు తగ్గించి. ఎలాగో వండుకుని తినండి. మీకు నచ్చని చోట బలవంతంగా ఉండకండి. మీ మనసుతో కొడుకులపై ఏ మాత్రం ప్రేమలేదని నాకు తెలుసు. వాళ్ళ ఇళ్ళకూ వెళ్లరని నాకు తెలుసు. నాలో ఎంత ఆవేదన ఉందో మీకు తెలుసు కాబట్టి. వారిని ప్రేమగానే చూసుకోండి.' భార్యను తలచుకొస్తూ పసిపిల్లాడిలా కన్నీళ్ళు కార్చాడు. 'అరేయ్! మీరు... మీరు ఈ స్థితికి వచ్చిన నాడు తెలుస్తుంది ఈ బాధ ఏమిటో? మిమ్మల్ని మీ పిల్లలు పట్టించుకోకుంటే ఆ రోజు... ఆ రోజు... నా పిచ్చిగానీ ఆ రోజు మీ కెందుకొస్తుందిరా. మీరు తెలివిగలవారు- ముందే జాగ్రత్త పడతారు. మీ కోసం ఉన్నదన్నీ ఖర్చు పెట్టి. ఇంత భిక్ష కోసం ఎదురు చూస్తూ ఉన్న మేమురా తెలివి తక్కువ వాళ్ళం. ఊహూ... పిచ్చివాళ్ళం. కాదు. కాదు. పిచ్చిగాళ్ళం. వెలిసే అమ్మ ఇక లేదు. నేనా మిమ్మల్ని పిలవను. అయినా. అప్పుడు ఓ సారి రావటం-తెలుసుగా ఎప్పుడో...?

*

# ప్రాణ పత్రం

—రాజు



అమ్మ ఒడిలోంచి రెక్కవిచ్చుకొని విధి నన్ను విసిరేసినప్పుడు
అర్రులు సాచి అందుకొని అక్కున చేర్చుకొన్నావు.

అనాథనై తిరుగుతూ తుంటరి గాలి చిమ్మిన ధూళిలో
దారితప్పి ఒంటరిగా పొరలాడుతున్నప్పుడు ప్రేమగా
చేరదీసి పులు గడిగి ధైర్యకవచాన్ని తొడిగావు.

అక్షరమాల నేర్చుకోవటానికి అయ్యవారి ముందు
దార్లోని హైరాన పడుతున్నప్పుడు బుజ్జగించి నా
నాలుక మీద ఒడుపుగా బీజాక్షరాలు ఒలికించావు.

రక్కసి పొదల మధ్య చిక్కుకొని కంటకాల మొనల
ప్రణాముల మీద నిర్మించుకొన్న స్వర్గం నుంచి కర్కశంగా
సెను తుఫాను నన్ను కూల్చినప్పుడు నీ అమృత
హృదయాన్ని శయ్యగా పరిచావు.

ఇంకా ఎన్నో సంక్లిష్ట సమయాల్లో వెన్ను నిమిరి నన్ను
పునీతుణ్ణి చేసిన కరుణా సింధూ! ఓ ముకాత్మ
వింధూ! నీకు ఉపాయనంగా ఏమియ్యగలను?

లాలపోసి, ముస్తాబు చేసి ముద్దు చేస్తూ నా ఛాతికి
అనాడు నువ్వు అలంకరించిన హృదయ పుష్పాన్ని
కృతజ్ఞతతో నీ పాదాల మోకరిల్లినప్పుడు తన్మయత్వంలో
నా నేత్రాంచలాల్లోంచి రాలిన ఆనంద బాష్పాన్ని తప్ప!